
అగ్ని కొండజోన్

జోన్ శాండిన్
చిత్రం: థామస్ లూయిస్
తెలుగు:. ఆదిలక్ష్మి



అగ్ని కొండజోన్

జోన్ శాండిన్
త్రం: థామస్ లూయిస్
తెలుగు: ఆదిలక్ష్మి






ఒకానొకప్పుడు మెక్సికో లో ఒక రైతు నివసిస్తుండేవాడు. అతడు ఒక చిన్న గ్రామంలో తన ఇంట్లో నివసిస్తుండేవాడు. అతని ఇంట్లో ఒక్కగది మాత్రమే ఉండేది.



ఆ రైతు ఎప్పుడూ సంతోషంగా ఉండే వాడు కాదు. " ఇక్కడ ఎప్పుడూ ఏది జరగదు ," అనేవాడు.


ఆ గ్రామంలో ఉంటున్న జనం అంతా అతను ఒట్టి మూర్ఖుడు అనుకునేవారు . " మనకు కావలసిన వన్నీ మన దగ్గర ఉన్నాయి ." అనుకునేవారు .




"మన గ్రామంలో ఒక స్కూల్ ఉన్నది ."

"ఒక బజారు ఉన్నది . ఇంకా ఒక చర్చ్ కూడా ఉన్నది . ఆ చర్చ్ లో పురాతనమైన గంట ప్రతి ఆదివారం చక్కగా మ్రోగుతుంది. మన గ్రామం అన్నిటి కంటే గొప్పది ." అని వారందరి అభిప్రాయం. " కానీ ఇక్కడ ఎప్పుడూ ఏది జరగదు, " అని రైతు అనేవాడు .







ప్రతి దినం ఆ రైతు నిద్ర లేవగానే మొదటగా అతని చిన్న ఇంటి కప్పు కనపడేది . ప్రొద్దుటే అతడు, భార్య ముందు రోజు రాత్రి చేసిన మొక్కజొన్న రొట్టెలు రెండిటి పై తేనె వేసుకొని తిని , మట్టి కప్పులో దాల్చినీ వేసిన టీ తాగే వాడు . " ఇక్కడ ఎప్పుడూ ఏది జరగదు ." అనేవాడు.



బయట ఇంకా చీకటి గా ఉంది . రైతు పొలానికి వెళ్ళడానికి సిద్ధ పడ్డాడు . అతడి కొడుకు పాబ్లో నిద్ర పోతున్నాడు. "బహుశా ఇవాళ ఏదో ఒకటి జరుగుతుందేమో," అని భార్య అన్నది ." లేదు, ఇక్కడ ఎప్పుడూ ఏది జరగదు ," అని రైతు పొలం వైపు బయల్దేరాడు తన ఎద్దు ను తోలుకొని, అసలు వెనుకకు చూడకుండా.



రాత్రి రైతు ఇంటికి వచ్చాడు . తన ఎద్దులకు తినడానికి మేత వేశాడు . తర్వాత నిప్పుల కుంపటి దగ్గర కూర్చున్నాడు . పాబ్లో అక్కడే ఐదు నున్నటి రాళ్ళతో ఆడుకుంటున్నాడు . ఆ రాళ్ళని అక్కడ తను నేలలో చేసిన గుంతలోకి విసిరాడు . "చూడు నాన్నా ," పాబ్లో అరిచాడు , " నా రాయి ఒకటి పడింది ." రైతు అలసిపోయి




ఉన్నాడు.ఎటువంటి సమాధానం చెప్పలేదు . అతని రోజులన్నీ ఒకలాగే ఉంటాయి .

ఒక రోజు రైతు చాలా త్వరగా నిద్ర లేచాడు . తన ఉన్ని కమీజు వేసుకున్నాడు. గోడ పై మేకుకు తగిలించిన పెద్ద టోపీ తీసుకుని "ఇంకా పొలం దున్నడం పూర్తి కాలేదు.నేను ఇవాళ పొలానికి త్వరగా వెళ్ళాలి. త్వరలో మొక్క జొన్నలు నాటే సమయం వచ్చేస్తుంది ." అన్నాడు.



రైతు రోజంతా పొలంలో పని చేశాడు . అతని ఎద్దు అతనితో సహకరిచింది.

పొలాన్ని దున్నుతున్నపుడు , ఒక పెద్ద రాయి అడ్డం రాగానే ఎద్దు అక్కడే ఆగి కింద కూర్చుంది. రైతు రాయిని ఎత్తి అవతల పారేశాడు . " స్ స్ " అంటూ అదిలించాడు . ఎద్దు రైతు వైపు చూసి లేచింది . మరల నాగలినీ లాగుతూ, దున్నడం మొదలు పెట్టింది .




.మధ్యాహ్న సమయం లో
ఎండ తీక్షణం గా
ఉన్నపుడు పాబ్లో
పొలంలోకి వచ్చాడు .



" పాబ్లో! నువ్వు స్కూల్ కి ఎందుకు వెళ్లలేదు ?" అన్నాడు రైతు . " ఇవాళ స్కూల్కి సెలవు నాన్నా !" అన్నాడు పాబ్లో. "నాగలి లాగడానికి మీకు సహాయం చేయడానికి వచ్చాను." రైతు చిరునవ్వు నవ్వాడు . రైతు తన జేబులో నుండి ఒక చిన్న చెక్కబొమ్మ తీసి ఇచ్చాడు . " ఇది ఎద్దు! " పాబ్లో సంతోషంగా అరిచాడు . రైతు ఆ బొమ్మని తన కొడుకు కోసం , మధ్యాహ్నం వేడిగా ఉన్నపుడు , విశ్రాంతి తీసుకునే సమయంలో, చెక్కతో చేశాడు .



పాబ్లో తండ్రికి , పొలం దున్నడంలో సహాయం చేశాడు .



ఎద్దు నాగలిని లాగింది , అక్కడ మట్టి బైటకి వచ్చింది , కానీ నాగలి అకస్మాత్తుగా ఆగిపోయింది . రైతు , అతని కొడుకు వెనక నుండి గట్టిగా ముందుకి తోసారు. ఎద్దు నాగలిని లాగింది . కానీ నాగలి కొంచెం కూడా , ఉన్న స్థలం నుండి ముందుకు కదల లేదు . అది భూమిలోనికి దిగిపోయింది . కిందికి కిందికి ఇంకా కిందికి ఒక చిన్నకన్నం లోనికి.

ఆ చిన్న కన్నం పెద్దది అయ్యింది . భూమి లో నుండి ఒక పెద్ద శబ్దం వినిపించింది . ఏదో ఒక పెద్ద గర్జన లాగ .

రైతు చూసాడు . పాబ్లో కూడా చూసాడు. ఎద్దు తల తిప్పింది . తెల్లటి పొగ ఆ కన్నం లోనుండి వచ్చింది.



" పరిగెత్తు! " రైతు అరిచాడు .




భూమి లో పెద్ద పగులు వచ్చి, వెడల్పుగా తెరుచుకుంది . తండ్రి కొడుకు పరుగు అందుకున్నారు. ఎద్దు కూడా పరుగు పెట్ట సాగింది . భూమిలోనుండి మంటలు , పొగ రావడం మొదలు పెట్టాయి .



రైతు గ్రామం లోకి
పరుగు పరుగున వెళ్లి
చర్చ్ లోని గంటను
మోగించాడు .



ఊరిలోని మిగతా రైతులు వారి పొలాల లోనుండి , ప్రజలు ఇళ్లలోనుండి బయటకు వచ్చారు. " అటు చూడండి ," అన్నాడు రైతు .




ఆ రాత్రి ఎవరు నిద్ర పోలేదు . అందరూ ఆకాశంలో అగ్ని శిఖలనీ చూసారు .



అవి రైతు పొలం ఉన్న ప్రదేశం నుండి పైకి వస్తున్నాయి .



అపుడు బూమ్ ,
ఒక పెద్దశబ్దం వినిపించింది
. ఇంకొక సారి... ఇంకొకసారి.




వేడి లావా భూమి నుండి పైకి వచ్చింది.
పొగలతో నిండిన ఆ వేడి లావా
నేలంతా పాకింది .
చెట్ల మధ్య నుంచి, రైతు ఇంటి పైకి ,
ఊరి మీదకి వచ్చింది . మండుతున్న
రాళ్ల ముక్కలు గాలి పైకి
లేచాయి.

భూమి ఒక్క సారిగా దగ్గినట్లు గా ఉంది .
దగ్గిన ప్రతి సారి అగ్ని పర్వతం పెద్దది
కా సాగింది.



కొద్ది రోజుల్లోనే ఆ కొండ , పెద్ద పర్వతం లా మారింది . కొంచెం సమయం వ్యవధి లో బూమ్ అంటూ పెద్ద శబ్దం వినిపిస్తోంది . ఉడుతలు , కుందేళ్ళు పరిగెత్తాయి .పక్షులు మంటలకు దూరంగా పరిగెత్తాయి . ప్రజలు వారి ఎద్దులు, గాడిదలని సురక్షిత ప్రాంతాల్లోకి తరలించారు.


మండుతున్న బూడిద తునకలు అన్ని ప్రదేశాల్లోకి ఎగిరి పడుతున్నాయి . రైతు , అతని చుట్టుపక్కల వారు , పొగ తప్పించుకోవడానికి తడి వస్త్రాలను ముక్కు కి కట్టుకున్నారు .



కొంతమంది ప్రజలు తమ చేతుల్లో పెద్ద శిలువలు పట్టుకొని , లావా దగ్గరిగా తీసుకుని వెళ్ళారు .

వారు లావా ఆగి పోవడానికి ప్రార్ధనలు చేసారు. రైతు మరియు పాబ్లో వారిని కొండ పక్క నుండి చూస్తూ ఉండి పోయారు.





శబ్దాలు అన్ని తగ్గిన తరవాత మంటలు కూడా కొద్ది కొద్దిగా తగ్గుతూ వచ్చాయి . రైతు ఇల్లు మాయం అయింది.

స్కూలు, మార్కెట్ కూడా మాయం. సగం ఊరు ధ్వంసం అయింది .



ఒక రోజు , యూనిఫాం లో ఉన్న
కొంత మంది మగవారు కార్లు ,


ట్రక్కుల్లో అక్కడికి వచ్చారు వారు
రైతు తో " అయితే నువ్వే అన మాట
నాగలి తో భూమి ని తెరిచిన వాడివి
," అంటూ నవ్వారు . " నువ్వు ఇంకా
బతికి ఉన్నా వంటే అదృష్ట
వంతుడివి , అమీగో!" అన్నారు.



"అందరూ ఇక్కడ నుండి వెళ్ళి పోవాలి.
" కెప్టెన్ చెప్పాడు .

"ఇక ఇక్కడ ఉండడం వల్ల రక్షణ లభించదు ." అనుకుని , రైతు అతని భార్య , పాబ్లో మరియు గ్రామ ప్రజలు ఆ సైనికులతో పాటు ట్రక్కు లలో వెళ్ళి పోయారు.





ఆ రైతు ఒక కొత్త ఇంటిని
చూసుకున్నాడు . అది వారి పాత
ఇంటికంటే చాలా పెద్దది . అది పాత
ఇంటి కంటే చాలా దూరంగా లేదు

కానీ ఎల్ మాన్స్ట్రో ప్రభావం
పడకుండా ఉండేంత సురక్షిత
దూరంలో ఉంది . అక్కడి ప్రజలు
అగ్ని పర్వతానికి, ఎల్ మాన్స్ట్రో
అంటే మాన్స్టర్ అని పేరు పెట్టారు.


ప్రజలు అక్కడ కొత్త ఊరు నిర్మించారు .ఒక స్కూల్ తెరిచారు . మార్కెట్ నిర్మించారు.





ప్రజలు తాము సురక్షితంగా
ఉన్నందుకు పెద్ద పండుగ
చేసుకున్నారు. ఆ ఉత్సవం లో
బ్యాండు , బాజాలు , చప్పట్లతో
ఉత్సాహంగా నృత్యాలు చేశారు .





సిటీ నుండి ప్రజలు ఎల్ మాస్రో్న్ట ని చూడడానికి ఆ ఊరికి బస్సులో వచ్చారు . ఊరి ప్రజలు వారికి నారింజ, పుచ్చ కాయలు తో పాటు హాట్ డాగ్స్ , మొక్కజొన్న కేక్స్ అమ్మారు .

ఇప్పుడు ఆ రైతు వద్ద ఒక కొత్త పొలం ఉంది . ప్రతి రోజు ఉదయాన్నే ఇంకా చీకటిగా ఉన్నపుడే నిద్ర లేచే వాడు . ఎల్ మాన్రోస్ట ఆకాశంలో ప్రకాశిస్తూ కనిపించేది . ప్రొద్దున్న అతను మొక్కజొన్న పిండి తో చేసిన రెండు రొట్టెలు తినేవాడు. అతని భార్య వాటిని ముందు రోజు రాత్రి చేసి పెట్టేది.

రైతు తన కొత్త పొలానికి వెళ్ళే వాడు . ఎద్దు అతనితో వెళ్ళేది . ముందు లాగే .





కొన్ని సార్లు పాబ్లో తండ్రిని చూడడానికి ఊరిలో పిల్లలతో కలిసి వచ్చేవాడు . పొలం నుండి వారికి పొగలు కక్కుతున్న అగ్ని పర్వతం కనపడేది , పొగ పీలుస్తున్న ముసలి వాడి లాగ . " మీరు ఇంకో అగ్ని పర్వతం సృష్టించ గలరా? " పిల్లలు అంతా అడిగారు .





"వద్దు , నా చిన్నారి
స్నేహితుల్లారా ! వద్దు వద్దు ."
అని నవ్వాడు . " ఒక అగ్ని
పర్వతం చాలు నాకు "
అన్నాడు .